### భవనానికి స్థలం కేటాయించాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 7 : నిర్మల్‌లోని వడ్డెర సంఘ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని సంఘ సభ్యులు శనివారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన చైర్మన్ సంఘ భవన స్థల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ అంతయ్య, శివ భూపతి, సభ్యులు ఉన్నారు.

### ముగ్గురు విద్యార్థులు డిబార్

భైంసా, డిసెంబర్ 7 : భైంసాలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాపీ కొడుతున్న ముగ్గురు విద్యార్థులను డిబార్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 21 మంది విద్యార్థులు డిబార్ అయినట్లు పేర్కొన్నారు.

### అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు

గుడిహత్నూర్, డిసెంబర్ 7: ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తప్పవని అదనపు డీఆర్డీవో కుటుంబరావు అన్నారు. గుడిహత్నూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2023-24 వరకు మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో రూ.4కోట్లతో ఉపాధి హామీ పనులు జరుగగా వాటిపై సామాజిక బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించారు. మండలంలోని లింగాపూర్, గుడిహత్నూర్, శంభుగూడ, ముత్నూర్, ఉమ్రి, వైజాపూర్ పంచాయతీల్లో అవతవకలు జరిగినట్లు డీఆర్పీలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్షేత్ర సహాయకులు, కూలీలతో కుమ్మక్కై పని చేయని వారి పేర్లను మస్టర్‌రోల్‌లో నమోదు చేసి డబ్బులు కాజేసినట్లు తెలిపారు. రికార్డులు సరిగా రాయలేదని డీఆర్పీలు వివరించారు. మాన్కపూర్‌లో కూలీలతో పనులు చేయించకుండా యంత్రాలతో పనులు చేయించినట్లు అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ హై, ఏపీడీ కృష్ణారావ్, ఏవీవో రాజేశ్వర్, ఏపీవో శామ్యూల్, ఎస్ఆర్‌పీ మహేశ్, డీఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆటోల బంద్ విజయవంతం



కడెం: ఆందోళన చేస్తున్న ఆటో డ్రైవర్లు

కడెం, డిసెంబర్ 7 : మండల వ్యాప్తంగా శనివారం ఆటోల బంద్ విజయవంతమైంది. తమ జీవితాలు దుర్భరంగా మారాయని శనివారం నిర్మల్-మంచిర్యాల ప్రధాన రహదారిపై ఆటో డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచినా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున జీవన భృతి చెల్లిస్తామని చెప్పి అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి మా పొట్టకొట్టారని ధ్వజమెత్తారు. అప్పులు చేసి ఆటోలు కొనుక్కుని కిస్తీలు, ఈఎంఐలు కట్టలేక పోతున్నామని, బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు ఆటోలు లాక్కెళ్తున్నారని పేర్కొన్నారు. ఆటోలు నడవక తమకు ఉపాధి కరువై జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆటో, ఇతర రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు నగేశ్, ఫసి, శ్రీనివాస్, నేరేళ్ల రాజు, చంద్రయ్య, మహమూద్, మౌళి, జాకీర్, ప్రసన్నకుమార్, మల్లేశ్, గంగన్న, శివ, సెగ్గం శ్రీనివాస్, ఆయా గ్రామాలకు చెందిన డ్రైవర్లు పాల్గొన్నారు.

దస్తురాబాద్, డిసెంబర్ 7 : మండలంలో ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటోల బంద్ సంపూర్ణమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంలో తమ బతుకులు రోడ్డున పడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఆటో డ్రైవర్ల స మస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆటోలను డ్రైవర్లు నిలిపి వేయడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. వివిధ వాహనాలను కిరాయిలు తీసుకొని వెళ్లారు. ఆటోలు రోడ్డు మీదకు రాకపోవడంతో బస్టాండ్ ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయి.

### వీల్‌చైర్ల విరాళం

బాసర, డిసెంబర్ 7 : బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులకు యూనైటెడ్ ఆఫ్ హైదరాబాద్ అనే ఎన్‌జీవో సంస్థ 5 మెడికల్ వీల్‌చైర్లను విరాళంగా అందించినట్లు ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఎన్‌జీవో సంస్థ ప్రతినిధులు, ఏవో రణదీర్, అధికారులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి



ఎదులాపురం: వన్ టౌన్‌లో ఎస్ఐ సయ్యద్ ఇసాక్‌ను ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా పవన్‌రావ్, వెల్మ కులస్తులు,

ఎదులాపురం, డిసెంబర్ 7 : వెల్మ కులస్తులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా పవన్ రావు డిమాండ్ చేశారు. శనివారం ఆదిలాబాద్‌లోని వన్ టౌన్‌లో షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని ఎస్ఐ సయ్యద్ ఇసాక్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం కూడా ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వెల్మ కులస్తులను చులకన చేసేలా మాట్లాడడం బాధకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా కేసీఆర్ అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమించడంతోనే స్వరాష్ట్రం సాధ్యమైందన్నారు. బాధ్యతయుత పదవీ ఉండి అన్ని వర్గాలను సమానంగా చూస్తామని ప్రమాణం చేసిన ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే అతనిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెల్మ సంఘం అధ్యక్షుడు జగన్నథ్‌రావు. రోకండ్ల రమేశ్, ప్రభాకర్ రావు, భారత్, ముకుందరావు, రాజు పాల్గొన్నారు.

### షాద్‌నగర్ ఎమ్మెల్యేపై ఫిర్యాదు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 7: వెలమ సామాజిక వర్గాన్ని దూషించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా వెలమ సంఘ నాయకులు ఎస్పీ కార్యాలయంతో పాటు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకుముందు సంఘ భవనంలో సమావేశమై ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భాస్కర్ రావు, ప్రధానకార్యదర్శి తిరుమల్ రావు, కోశాధికారి చంద్రశేఖర్ రావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బాసర, డిసెంబర్ 7 : వెల్మ కులస్తులను అవమానించేలా మాట్లాడిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని బాసర పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో భైంసా ఏఎస్పీ అవినాశ్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శంకర్ చేసిన బాధ్యత రహిత్యమైన వ్యాఖ్యలపై విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. కార్యక్రమంలో కొండూరి ప్రతాప్ రావు, మనోహర్‌రావు పాల్గొన్నారు.



నిర్మల్ అర్బన్: ఫిర్యాదు చేస్తున్న సంఘం సభ్యులు



బాసర: ఏఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బాసర పద్మనాయక వెలమ సంఘం ప్రతినిధులు

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/s. Shriram Finance Ltd, Branch Bhainsa, Dist. Nirmal agreed to accord Loan to **Borrower:** Satla Dammai Rajanna S/o. Pedda Linganna, Age 46 Yrs, Occ: Business, R/o. H.No.2-64/1, Kotagaon (V), Bhainsa (M), Nirmal (Dist) mortgage of the schedule referred property of **Satla Dammai Rajanna & Satla Dammai Ravikiran** (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my Client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

**SCHEDULE PROPERTY - A (Satla Dammai Ravikiran)**

That the Open Place of Dismantled House No.3-62 (Assessment No.289) admeasuring 625.00 Sq.Feets, equal to 69.44 Sq.Yards equal to 58.06 Sq.Meters situated at Kotalgaon Under Grampanchayath Kotalgaon, Revenue Mandal and Mandal Parishad Bhainsa, District Nirmal, Registration District Adilabad, Registration Sub-District Bhainsa.

**Bounded as below : East:** House of Rajanna, **West:** Open Place of Rajanna, **North:** House of Ravi, **South:** Road,

**SCHEDULE PROPERTY - B (Satla Dammai Rajanna)**

That the Open Place of Dismantled House No.3-75 (Assessment No.303) admeasuring 750.00 Sq.Feets, equal to 83.33 Sq.Yards equal to 69.67 Sq. Meters situated at Kotalgaon Under Grampanchayath Kotalgaon, Revenue Mandal and Mandal Parishad Bhainsa, District Nirmal, Registration District Adilabad, Registration Sub-District Bhainsa

**Bounded as below: East:** Road, **West:** Open Place of Ramulu, **North:** Road, **South:** Open Place of Laxmi

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

# రోడ్డు పనుల పరిశీలన



ఇచ్చోడ: రోడ్డు పనులను పరిశీలిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఇచ్చోడ, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు విస్తరణ పనులను శనివారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరిశీలించారు. పలు చౌరస్తాలలోని విగ్రహాల స్థలాలను పరిశీలించారు. తహసీల్ కార్యాలయంలో స్థానికులతో ఆయన మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనులకు అందరూ సహకరించాలన్నారు. శివాజీ చౌక్ వద్ద వర్షపు నీటి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాని కోసం విగ్రహం వద్ద ఉన్న బ్రిడ్జిని కూడా విస్తరించాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించారు. 20 సంవత్సరాలుగా ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారగా రోడ్డుపై బస్సులు ఆపగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా ఇదే సమయంలో ప్రధాన రోడ్డు పనులు కొనసాగుతుండడంతో తీవ్ర ఇబ్బందుల దృష్ట్యా ఆర్టీసీ సహకారంతో ఇచ్చోడ బస్టాండ్‌ను పున ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న చిరు వ్యాపారస్తులతో మాట్లాడారు. బస్టాండ్ వద్ద వ్యాపారం బాగుందా బయట బాగుందా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

గుడిహత్నూర్, డిసెంబర్ 7: గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కేశవ్ గిత్తే మాతృమూర్తి మూడు రోజుల క్రితం మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను శనివారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కేంద్రె న్యాను, మాజీ సర్పంచ్ తిరుమల్‌గౌడ్, నాయకులు వెంకట్‌రావ్, సజన్, ప్రకాశ్, జాదవ్ భీంరావ్, గోకుల్, రాము ఉన్నారు.

బజార్‌హత్నూర్, డిసెంబర్ 7: బజార్‌హత్నూర్‌కు చెందిన లక్కం రాములు, దస్గిరి రాములు మాతృమూర్తి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు భూమయ్య, చట్ల గజ్జయ్య, శేఖర్, రమణ, జనార్దన్, శరత్, లక్ష్మణ్, సాయన్న, గ్రామస్తులు ఉన్నారు.

### 108 వాహనం ప్రారంభం

తాంసి, డిసెంబర్ 7 : మండలానికి నూతనంగా వచ్చిన అంబులెన్స్‌ను నాయబ్ తహసీల్దార్ జాదవ్ గణేశ్ ప్రాంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, ఆర్ఐ సంతోష్, 108 పైలెట్ పొచ్చన్న, యువకులు జింక సతీశ్, నగరం అశోక్, భగవాండ్లు, ఊశన్న, రవీందర్, దేవన్న పాల్గొన్నారు.

### ముగిసిన సైన్స్ ఫెయిర్

ఎదులాపురం, డిసెంబర్ 7: విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్, జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు నేతలు పాల్గొన్నారు.

తాంసి, డిసెంబర్ 7: జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక మేళాలో తాంసి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కార్తీక్, మణిచరణ్ తయారు చేసిన రైతు ఉపయుక్త సాధనం అనే ప్రాజెక్ట్ పలువురిని ఆకర్షించింది. ఈ ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో మూడో బహుమతి పొందగా డీఈవో ప్రణీత వారిని అభినందించి, సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేశారు. దీంతో ఎంఈవో శ్రీకాంత్ ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

### ఏకరూప దుస్తులు పంపిణీ

తాంసి, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాశ్ ఏకరూప దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు సరిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

### కారును ఢీ కొన్న భారీ వాహనం

ఎదులాపురం, డిసెంబర్ 7: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి మాజీ సర్పంచ్ మయూర్ చంద్ర కారును పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద భారీ వాహనం ఢీకొంది. దీంతో కారు వెనుక భాగం దెబ్బతింది. కారులో ఉన్న వారికి ఎటువంటి గాయాలు కాలేదు.

### సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

బోథ్, డిసెంబర్ 7: బోథ్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీలను ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో జీవన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో పోశెట్టి, గురుకుల ప్రిన్సిపాల్ సంగీత, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, పీఈటీలు, ఆయా ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, డిసెంబర్ 7: కేస్లాపూర్ నాగోబా మినీ స్టేడియం గ్రౌండ్‌లో సీఎం కప్ ఆటల పోటీలను మాజీ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాగోబా ఆలయ మాజీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావ్, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ మోతేశం, ప్రధానోపాధ్యాయుడు పూల్‌సింగ్, పీఈటీలు వరలక్ష్మి, జైవంత్‌రావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### గోదావరిలోకి దూకి ఒకరి ఆత్మహత్య

బాసర, డిసెంబర్ 7 : బాసర గోదావరి నదిలో దూకి ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం... శనివారం తనూర్ మండలానికి చెందిన శివానంద్ బాసర గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడగా, గమనించిన స్థానిక గంగపుత్రులు అటుగా వెళ్తున్న ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు గోదావరి బ్రిడ్జిపై చెప్పులు, బైకును వదిలేసి నదిలో దూకాడు. ఘటన స్థలానికి ఎస్ఐ చేరుకొని గంగపుత్రుల సహాయంలో మృతదేహన్ని బయటకు తీయించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడు నాలుగు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, మృతుని అన్న మాధవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

**CHANGE OF NAME**

★I, PARSHA MALLESH YADAV, S/o. Parsha Rajanna Yadav, R/o. H.No. 3-397, Subash Road, ACC, Mancherial District, Telangana State. I have Changed My Name from PARISHA MALLESH YADAV, S/o. Parisha Rajanna Yadav to PARSHA MALLESH YADAV, S/o. Parsha Rajanna Yadav.
NT-338974

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# వాసవి విద్యాసంస్థలకు ట్రైల్ బ్లేజర్ పురస్కారం





పురస్కారం అందుకుంటున్న పాఠశాల కరస్పాండెంట్ పోతారెడ్డి

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 7: హైదరాబాద్‌లో శనివారం జరిగిన ఇంటర్నేషనల్ బ్రెయిన్‌ఫీడ్ మ్యాగజైన్ నిర్వహించిన ఈటీ- టెక్ X కాన్ఫరెన్స్‌లో నిర్మల్‌లోని వాసవి విద్యాసంస్థలు అత్యున్నత ట్రైల్ బ్లేజర్ పురస్కారం దక్కించుకున్నారు. బెస్ట్ బోర్డింగ్ అనే అంశం కింద వాసవి హైస్కూల్, బెస్ట్ అకాడమీక్ ఎక్సలెన్స్ అనే అంశానికి గాను వాసవి ప్రైమరీ స్కూల్, ఎక్సలెన్స్ ఇన్ కెరీర్ గైడెన్స్ అనే అంశానికి గాను ట్రైల్ బ్లేజర్ అవార్డును వాసవి ఒలింపియాడ్ స్కూల్ దక్కించుకుంది. ఈ పురస్కారాన్ని లీగల్ ఎక్స్‌పర్ట్ డా. జె.ప్రసాద్ చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ ఈ. పోతారెడ్డి అందుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు రాజ్‌కుమార్, శ్రీనివాస్ శెట్టి పాల్గొన్నారు

# పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా విడుదల

బోథ్/తాంసి/బేల/ముథోల్, డిసెంబర్ 7 : మండలాల్లో త్వరలో జరిగే గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని శనివారం పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను విడుదల చేశారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించి జాబితాను మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీవోలు రమేశ్, గడ్డం మోహన్ రెడ్డి, మహేందర్ కుమార్, శివకుమార్ ఎంపీవోలు అతికించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వరకు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 17న తుది జాబితా ప్రదర్శిస్తామని తెలిపారు.అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోను పోలింగ్ కేంద్రాల వివరాలు ప్రచురించినట్లు తెలిపారు.

### పారిశుధ్య పనులు నిర్వహించాలి

కుంటాల, డిసెంబర్ 7 : వాణిజ్య, ఇంటి పన్నులను లక్ష్యం మేర వసూలు చేయాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శనివారం కల్లూరులోని డిజిటల్ క్లాస్‌రూమ్, అందకూర్‌లోని సీనియర్ సిటిజన్ సెంటర్లను సందర్శించి అధికారులతో సమీక్ష జరిపారు. ఇక్కడ ఎంపీడీవో లింబాద్రి, పీఆర్ఏఈ గౌరీశ్, కార్యదర్శి భోజన్న తదితరులు ఉన్నారు.

### 9న ఆదివాసుల మహాసభ

బోథ్, డిసెంబర్ 7: ఇంద్రవెల్లి మండలంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించే ఆదివాసుల మహాసభను విజయవంతం చేయాలని తుడుందెబ్బ సోనాల మండల కన్వీనర్ సోనాల మారుతి జుగ్నాక్ పిలుపునిచ్చారు. శనివారం సోనాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ హక్కుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సార్‌మేడి లక్ష్మణ్, సలహాదారులు ఇశ్రు, గంగాధర్, ప్రచార కార్యదర్శి సీతారాం, ఉప సర్పంచ్, పాండు పటేల్, నాయకులు పాల్గొన్నారు.

### చిన్నారిపై కామాంధుడి అఘాయిత్యం

లక్ష్మణచాంద, డిశంబర్ 7: మండలంలోని ఓ గ్రామనికి చెందిన మూడో తరగతి చదువుతున్న ఎనిమిది సంవత్సరాల చిన్నారి శనివారం పాఠశాలకు వెళ్లలేదు. ఇంటి సమీపంలో ఆడుకుంటూ ఉండడంతో బొమ్మరేని సాగర్(36) మాయమాటలతో ఇంటిలోకి పిలిచి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం చినారి ఏడుస్తూ ఇంటికి వెళ్లి తల్లికి వివరాలు తెలపడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. దాంతో ఫోక్సో కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుమలత తెలిపారు.

### పరామర్శ

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 7: మండల కేంద్రానికి చెందిన జీసీసీ మేనేజర్ వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్న హాతిక్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను జీసీసీ చైర్మన్ తిరుపతి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని తెలిపారు. ఆయన వెంట నాయకులు ఖయ్యూం, జాదవ్ సునీల్, కోట్నాక్ ఉమేశ్ ఉన్నారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్య ఖర్చులు

ఉట్నూర్, డిసెంబర్ 7 : ఇటీవల వాంకిడి ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యం అందించినట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థులు అస్వస్థతకు గురైనప్పుడు ఆసిఫాబాద్, మంచిర్యాల, హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం అందించినందుకు రూ.28 లక్షలు ఐటీడీఏ చెల్లించిందని తెలిపారు. అలాగే వాంకిడి పాఠశాల విద్యార్థిని శైలజకు మంచిర్యాల, హైదరాబాద్‌లలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించగా ఆమె మృతి చెందిందని పేర్కొన్నారు. ఆమెకు వైద్య ఖర్చులు చెల్లించడంతోపాటు అంత్యక్రియలకు లక్ష, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు, ఇంటిలో ఒకరికి ఉద్యోగం, 2 లక్షల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.

## ఆదివాసుల పోరాట దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఎదులాపురం, డిసెంబర్ 7: ఈ నెల 9న నిర్వహించనున్న ఆదివాసీల పోరాట దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రేణుక పిలుపునిచ్చారు. మావల మండలంలోని కుమ్రం భీం కాలనీలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆదివాసీ మహిళా సంఘం జిల్లా ఉధ్యక్షురాలు ఉయిక ఇందిర, ఆదివాసీ మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు సోయం లలితా బాయి, ఆదివాసీ మహిళా సంఘం మండలాధ్యక్షురాలు కుమ్మర శాంతాబాయి, ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

## వాహనాలు పార్కింగ్‌తో ఇబ్బందులు

ఎదులాపురం, డిసెంబర్ 7: ఆదిలాబాద్‌లోని నెహ్రూ చౌక్ నుంచి భాగ్యనగర్‌కు వెళ్లే దారిలో వాహనాలు పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని భాగ్యనగర్ కాలనీవాసులు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విష్ణు ప్రకాశ్‌కు వినతి పత్రం అందజేశారు. పార్కింగ్ చేసిన వారితోపాటు అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమస్య పరిష్కారానికి కృషి

ఇచ్చోడ, డిసెంబర్ 7: ఆదివాసీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీవో వినోద్ కుమార్ అన్నారు. శనివారం మేడిగూడ గ్రామంలో ఆదివాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసులకు సైట్‌లో 25 గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆదివాసీ సంస్కృతి కార్యక్రమాల కోసం మండలకేంద్రంలో సైట్ నంబర్ 118కు సంబంధించిన ప్రోసిడింగ్ కాపీ అందజేస్తామన్నారు. మండలకేంద్రంలో జరుగుతున్న రోడ్డు, సైట్ లైట్ల నిర్మాణం కారణంగా ఆదివాసులు ఏర్పాటు చేసిన రాణి రుద్రమదేవి, బిర్సా ముండా జనరల్‌ను తొలగించాలని కోరారు. రవాణా నిర్మాణం పూర్తయిన తర్వాత కమిటీ సిఫారుసు మేరకు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, సీఐ భీమేశ్, ఎస్ఐ తిరుపతి, తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ నగేశ్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## చేయి చూయిస్తున్న బొమ్మను తెలంగాణ తల్లిగా ఒప్పకోం

భైంసా, డిసెంబర్ 7 : తెలంగాణ తల్లి విగ్రహం చేయి చూయిస్తున్న బొమ్మను తెలంగాణ అమ్మగా బలవంతంగా ఒప్పుకోమంటే బహుజన, బీసీ బిడ్డలు ఎవరూ అంగీకరించరని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అణగారిన వర్గాలపై సవతి తల్లి ప్రేమ నటిస్తూనే మరో వైపు అగ్రకుల అధిపత్య అహంకారాన్ని సీఎం రేవంత్ రెడ్డి చూయిస్తున్నాడని అన్నారు. బడుగు, బలహీన వర్గాలపై నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే, భూమి, భుక్తి పేద ప్రజల విముక్తి కోసం దేశంలోనే చరిత్రను సృష్టించిన తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ ఎందుకు గుర్తుకురావడం లేదన్నారు. అంతేగాకుండా చేయి చూయిస్తున్న బొమ్మను తెలంగాణ తల్లిగా ఒప్పుకోమని డిమాండ్ చేశారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 7: రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని నిర్మల్ డీఎంహెచ్‌వో రాజేందర్ వైద్య సిబ్బందికి సూచించారు. నిర్మల్‌లోని బంగల్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. దవాఖానలోని రికార్డులు పరిశీలించారు. వ్యాధుల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి లక్ష్యాలను సాధించాలన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

## కైలాస్ టెకిడికి పోటెత్తిన భక్తులు

బోథ్, డిసెంబర్ 7: బోథ్ మండలంలోని నిగిని అటవీ ప్రాంతంలోని కైలాస్ టెకిడిపై కొలువుదీరిన నర్మదేశ్వర ఆలయ దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. 22వ వార్షికోత్సవం సందర్భంగా మూడో రోజు రుద్రాభిషేకం, మండల పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు సంత్ శ్రీ లింబాజీ మహారాజ్ దంపతులు హోమంలో పాలు పంచుకున్నారు.

## చట్టాలను తెలుసుకోవాలి

ఎదులాపురం, డిసెంబర్ 7 : వయోవృద్ధుల కోసం అనేక చట్టాలున్నాయని వాటి గురించి తెలుసుకుంటూ ప్రశాంతంగా జీవనం సాగించాలని వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవీదాస్ దేశ్‌పాండే అన్నారు. శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని రాములగూడలో వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ కార్యాలయ అధికారి పోశెట్టి, సంఘం నాయకులు రాంకు లక్ష్మి, పల్ల సత్యానారాయణ, ప్రకాశ్, మోహన్, నర్సింహులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కిష్టయ్య, కారోబార్ నర్సింగ్ పాల్గొన్నారు.

### సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన కలెక్టర్

ఎదులాపురం, డిసెంబర్ 7 : ఆదిలాబాద్ రూరల్ మండలం చాంద(టీ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2024 క్రీడలను కలెక్టర్ రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, అసోసియేషన్ మెంబర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



జైనథ్: పరామర్శిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్, డిసెంబర్ 7: మండలంలోని ఆనంద్‌పూర్ గ్రామానికి చెందిన రాజురెడ్డి, నిమ్మల దశరథ్ మాతృమూర్తులు ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న పరామర్శించారు. ఆయన వెంట మహేందర్, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## కమ్మేసిన పొగమంచు



ఇంద్రవెల్లి: పొగమంచుతో కనిపించని పంటలు

బజార్‌హత్నూర్/ఇంద్రవెల్లి/భైంసా, డిసెంబర్ 7 : ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, నిర్మల్ జిల్లాలోని భైంసాలో శనివారం ఉదయం దట్టమైన పొగమంచు దుప్పటిలా కమ్మేసింది. ఇంటి పనులు చేసుకునే గ్రామాల రైతులు, ప్రజలు, వాకింగ్ చేయడానికి వెళ్లిన వారు పొగమంచుతో ఇబ్బంది పడ్డారు. వ్యవసాయ చేన్లలోని పంటలు, చెట్లు కంటికి కనిపించకపోవడంతో రోడ్లపై వెళ్లున్న వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

## అకాల వర్షం.. అన్నదాత ఆగం



ఉట్నూర్‌రూరల్: గంగన్నపేట్‌లో వర్షానికి తడుస్తున్న వడ్లు

ఉట్నూర్ రూరల్/ఇంద్రవెల్లి/నార్నూర్, డిసెంబర్ 7: ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్ మండలాల్లో శనివారం అకాల వర్షం కురిసింది. ఉట్నూర్ మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసిపోయాయి. వారం రోజులుగా ఎండ సరిగా లేక తేమ శాతం తక్కువగా ఉండడంతో తూకం మందకోడిగా సాగుతుంది. దీనితోడు కురిసిన వర్షానికి తేమ పెరిగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా కొనుగోళ్లు కేంద్రాల్లో రోజుల తరబడి వడ్లు ఆరబెడుతూ పడగాపులు కాయాల్సి వస్తుందని రైతులు తెలుపుతున్నారు. ఇంద్రవెల్లిలో మట్టిరోడ్లు చిత్తడిగా మారాయి.

## టీబీ రహిత సమాజానికి కృషి చేయాలి

జైనథ్, డిసెంబర్ 7: టీబీ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో టీబీ క్యాంపెన్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. అనంతరం టీబీ సోకి తగ్గిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, జిల్లా టీబీ అధికారి డాక్టర్ సుమలత, తహసీల్దార్ శ్యాం సుందర్, అడిషనల్ డీఎంహెచ్‌వో గజానన్, జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, వైద్యాధికారులు నయనత, సూచల, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, డిసెంబర్ 7: గ్రామాల్లో టీబీ రోగులను గుర్తించాలని దంతన్‌పల్లి పీహెచ్‌సీ వైద్యురాలు అనురాధ అన్నారు. శనివారం శాంతినగర్ గ్రామంలోని సబ్‌సెంటర్‌లో టీబీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యుడు ప్రవీణ్, సూపర్‌వైజర్ నూర్‌సింగ్, ఏఎన్ఎం లక్ష్మి పాల్గొన్నారు.

### విద్యార్థులను శాస్త్ర సాంకేతిక రంగంలో రాణించేలా తీర్చిదిద్దాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 7: విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి వారిని శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా తయారు చేయాలని నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన ఇన్‌స్పైర్ జిల్లా విద్య వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో జాతీయ సైన్స్ ఫేర్ పరిశీలకులు పాల్గొన్నారు.